# సిజేరియన్‌కు ముందు తీసుకోవలసిన జాగ్రత్తలు



ఇదివరకటి రోజుల్లో గర్భిణీ స్త్రీలు హెల్దిగా ఉండడంతో పాటు మంచి మంచి ఆహారాన్ని తీసుకునేవారు. కానీ రోజులు మారిపోవడంతో గర్భిణీ స్త్రీలు ఏది పడితే అది తినడం వల్ల లేనిపోని సమస్యలు తెచ్చుకుంటున్నారు. ఇదివరకటి రోజుల్లో గర్భిణీ స్త్రీలలు నార్మల్ డెలివరీలు ఎక్కువగా అయ్యేవారు. సిజేరియన్ డెలివరీలు చాలా తక్కువ మంది మాత్రమే అయ్యేవారు. కానీ ఇటీవల కాలంలో సిజేరియన్ డెలివరీలు ఎక్కువగా అవుతున్నారు. ఇంకా చెప్పాలంటే ప్రతి పదిమందిలో ఆరుగురు సిజేరియన్ డెలివరీలు అవుతుండగా మిగిలిన నలుగురు నార్మల్ డెలివరీ అవుతున్నారు. అయితే సిజేరియన్ డెలివరీల వల్ల ఆడవారికి ఎన్నో రకాల సమస్యలు ఎదురవుతాయి.గర్భధారణ సమయంలో డెలివరీ గురించి ఆడవాళ్ల మనస్సులో ఎన్నో భయాలు, ప్రశ్నలు తలెత్తుతుంటాయి. ముఖ్యంగా మీకు సిజేరియన్ డెలివరీ అని డాక్టర్ చెబితే మరింత భయపడిపోతుంటారు. నార్మల్ డెలివరీతో పోలిస్తే సిజేరియన్ డెలివరీ చాలా కష్టం. కానీ కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే సమస్యలు తలెత్తడం మాత్రం చాలా వరకు తగ్గుతాయని చెబుతున్నారు. మరి సిజేరియన్ డెలివరీ కాకుండా నార్మల్ డెలివరీ డెలివరీ కావాలంటే డెలివరీ కి ముందు స్త్రీలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. అయితే నెలల నిండే సమయములో స్త్రీ మానసికంగా సిద్ధం కావాలి. అందుకోసం మీరు మంచి గైనకాలజిస్ట్ ని సంప్రదించడం మంచిది. మీ శారీరక పరీక్ష ఆధారంగా ప్రసూతి డాక్టర్ సంబంధిత సమస్యల గురించి సరైన సమాచారాన్ని ఇస్తాడు. సరైన సమాచారం మీకు అన్ని రకాల సందేహాలు, ప్రశ్నలు, ఒత్తిళ్ల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. అలాగే మానసిక సమస్యలు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండాలంటే కంటి నిండా నిద్రపోవాలి. మంచి నిద్ర ఒత్తిడి యాంగ్జైటి నుంచి పొందేలా చేస్తుందట. అలాగే డెలివరీల గురించి భయపడేవారు తరచుగా ఒత్తిడి తగ్గించుకోవడానికి ధ్యానం యోగా వంటివి చేయడం మంచిది. వైద్యుల సలహా మేరకు చిన్నచిన్న ఎక్సర్సైజులు చేయడం వల్ల కూడా నార్మల్ డెలివరిలు ఎక్కువగా అయ్యే అవకాశాలు ఉంటాయట. ముఖ్యంగా డెలివరీ కి ముందు స్త్రీలు మిమ్మల్ని మీరు శారీరకంగా సిద్ధంగా ఉంచుకోవాలి. అలాగే శస్త్రచికిత్సకు 8 గంటల ముందు ఎలాంటి ఆహారాలను తినొద్దని డాక్టర్లు చెప్తుంటారు. కాబట్టి శస్త్రచికిత్సకు ఒక రోజు ముందు మీరు మీ ఆహారం పట్ల జాగ్రత్తగా ఉండాలి. ఈ సమయంలో మీరు తేలికైన, జీర్ణమయ్యే ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. శస్త్రచికిత్సకు ముందు ఆహారంతో నీళ్లు, వేరే డ్రింక్స్ ను తాగడం తగ్గించాలి. శస్త్రచికిత్సకు 4 నుంచి 5 గంటల ముందు నీళ్లు తాగడం మానేయడం మంచిది. మీకు మలబద్ధకం సమస్య ఉంటే దాని గురించి మీ డాక్టర్ తో మాట్లాడండి. నిజానికి శస్త్రచికిత్స సమయంలో జీర్ణక్రియ సరిగ్గా ఉండాలి. మీకు మలబద్ధకం ఉంటే మీ కడుపును శుభ్రం చేయడానికి డాక్టర్ మందులను సూచించవచ్చు. డాక్టర్ ఇచ్చిన అన్ని సూచనలను సరిగ్గా పాటించాలి. ఇంట్లో పెద్దల సలహా అలాగే వైద్యుల సలహా తీసుకుంటే మీకు వీలైనంత వరకు నార్మల్ డెలివరీ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వైద్యులు చెబుతున్నారు.

# చిన్నపిల్లలకు ఆవుపాలు ఎందుకు తాగించరు?



చాలామంది స్త్రీలు డెలివరీ అయిన తర్వాత పిల్లలకు పాలు సరిపడక గేదె పాలు లేదా ఆవు పాలు తాగిస్తూ ఉంటారు. కొందరు ప్రత్యేకించి ఆవుపాలను మాత్రమే తాగించాలని చెబుతూ ఉంటారు. కానీ కొంతమంది పెద్దలు ఆవు పాలు అంత మంచిది కాదు గేదె పాలు మంచివి వాటిని తాగించాలి అని చెబుతూ ఉంటారు. ఇంతకీ మరి చిన్నపిల్లలకు ఆవుపాలు మంచివా లేకపోతే గేదె పాలు మంచివా? ఈ విషయం గురించి వైద్యులు ఏం చెబుతున్నారో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. నవజాత శిశువుకు ఆవు పాలు అంత ప్రయోజనకరంగా ఉండవని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.నిజానికి నవజాత శిశువులు ఆవు పాలలో ఉన్న ప్రోటీన్, ఖనిజాల మొత్తాన్ని జీర్ణించుకోలేరు. ఇది వారి ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపిస్తుందట. ఆవు పాలలో ఎక్కువ మొత్తంలో సంక్లిష్ట ప్రోటీన్ ఉంటుంది. ఈ ప్రోటీన్ పుట్టిన వెంటనే దూడ నిలబడటానికి, నడవడానికి సహాయపడుతుందట. కానీ ఈ సంక్లిష్ట ప్రోటీన్ చిన్న పిల్లల మూత్రపిండాలపై చెడు ప్రభావాన్ని చూపిస్తుందని చెబుతున్నారు. అయితే నిజానికి పిల్లల జీర్ణ వ్యవస్థ ఈ ప్రోటీన్ ను సరిగా జీర్ణం చేసుకోలేదట. ఈ పాలను తాగితే డయేరియాతో పాటుగా మూత్రపిండాలు దెబ్బతినడంతో వంటి సమస్యలు వస్తాయి. అలాగే పిల్లల మలంలో రక్తం కూడా పడుతుందని అందుకే ఆవు పాలు చిన్న పిల్లలకు తాగించకూడదని వైద్యులు చెబుతున్నారు. ఆవు పాలలో విటమిన్ సి, ఐరన్ తో పాటుగా ఇతర పోషకాలు ఉండవు. దీనివల్ల శిశువు ఎదుగుదల దెబ్బతింటుంది. పుట్టిన వెంటనే పిల్లలకు ఆవు పాలు తాగించడం వల్ల వారిలో ఇనుము లోపం ఏర్పడుతుంది. ఇది రక్తహీనత సమస్యను తెస్తుందని చెబుతున్నారు. అలాగే ఆవు పాలలో విటమిన్ సి ఉండదు. దీనివల్ల వారి రోగనిరోధక శక్తి బలహీనంగా మారుతుంది. విటమిన్ సి మన రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇది పిల్లలను అనారోగ్యనికి గురికాకుండా రక్షిస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఆవు పాలలో మీ బిడ్డకు అవసరమైన పోషకాలు అంతగా ఉండవు. ఆవు పాలలో నీళ్లు కలపడం వల్ల బిడ్డకు సరైన మొత్తంలో కొవ్వు కూడా అందదు. దీంతో పిల్లలు హెల్తీగా


# నెయ్యి కాఫీ తాగితే ఇన్ని లాభాలా?

చాలా మంది తాగడానికి ఇష్టపడేది "కాఫీ". కొంతమంది తమ ఉదయాన్నే టీతో ప్రారంభించినట్లుగా.. నిద్రలేచిన వెంటనే కాఫీ తాగాల్సిన అవసరం ఉన్నవారు చాలా మంది ఉన్నారు.చాలా మంది రోజంతా ఎనర్జిటిక్‌గా ఉండేందుకు ఒక కప్పు కాఫీతో తమ రోజును ప్రారంభిస్తారు. ప్రతి ఒక్కరి ప్రాధాన్యతలు భిన్నంగా ఉంటాయి. కొందరు చక్కెరతో కాఫీని ఇష్టపడతారు. కొందరు చక్కెర లేకుండా కాఫీ తాగుతారు. అయితే కొందరు వ్యక్తులు వేడి కాఫీకి బదులుగా కోల్డ్ చాక్లెట్ కాఫీని ఇష్టడుతున్నారు. ఇదే సమయంలో ఈ రోజుల్లో నెయ్యి కాఫీ అని పిలువబడే ఒక ప్రత్యేక రకం కాఫీ చర్చలో ఉంది. ఈ కాఫీని నెయ్యితో కలిపి తయారు చేస్తారు కాబట్టి దీనిని "ఘీ కాఫీ" అని పిలుస్తున్నారు. అయితే ఆరోగ్య పరంగా నెయ్యి కాఫీ ఎలా ప్రయోజనకరం? నెయ్యి కాఫీ ఎవరికి దివ్యౌషధం? నెయ్యి కాఫీ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి? నెయ్యి కాఫీ ఎలా తయారు చేయవచ్చు? లాంటి విషయాలను తెలుసుకుందాం. కాఫీలో నెయ్యి కలుపుకుని తాగితే ఈ కాఫీ వల్ల నష్టాలే కాకుండా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. అయితే నెయ్యి, కాఫీ పరిమాణం గుర్తుంచుకోవడం ముఖ్యం. ఆయుర్వేదం ప్రకారం.. నెయ్యి శరీరానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దానిని ఆహారంలో ఉపయోగించడం ప్రయోజనకరంగా ఉంటుంది. నెయ్యి కాఫీలో క్లోరోజెనిక్ యాసిడ్, ఒమేగా-3, విటమిన్ కె వంటి పోషకాలు ఉంటాయి. నెయ్యి కాఫీలో ఔషధ గుణాలున్నాయని భావిస్తారు.



నెయ్యి కాఫీ శరీరంలో శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. ఇది కడుపు, మలబద్ధకం సమస్యల నుండి ఉపశమనం అందించడంలో సహాయపడుతుంది. మెదడు, సేంద్రీయ కణజాలాన్ని బాగు చేయడంలో సహాయపడుతుంది.అధిక కొలెస్ట్రాల్‌ను నియం తించడంలో సహాయపడుతుంది.నెయ్యి కాఫీ ఎముకలను బలోపేతం చేయడానికి కూడా ఉపయోగపడుతుంది.నెయ్యి కాఫీ కొందరికి దివ్యౌషధం. నెయ్యి కాఫీ జీర్ణవ్యవస్థను మెరుగుపరచడానికి బలహీనమైన రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి, కొలెస్ట్రాల్, జీవక్రియకు ఉపయోగపడుతుంది. మీ బరువు పెరగకపోతే లేదా మీ ఎముకలు బలహీనంగా ఉంటే మీరు ప్రతిరోజూ నెయ్యి, కాఫీని తీసుకోవచ్చు.

# భోజనం తర్వాత నీరు తాగొచ్చా?



ఒక వ్యక్తి శరీరం 70 శాతం నీళ్లతో నిర్మితమై ఉంటుందని చెబుతారు. ఆహారంతో పాటు నీరు కూడా శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. ప్రతి ఒక్కరూ రోజుకు 5 లీటర్ల నీరు తాగడం చాలా ముఖ్యం. అయితే శరీరానికి మేలు చేస్తుందని చెప్పబడే నీరు మీకు కూడా హానికరం అని మీకు తెలుసా. అనేక విధాలుగా వ్యాధులను దూరం చేయడానికి పని చేసే నీరు.. తప్పుడు పద్ధతిలో సేవిస్తే సమస్యలు వస్తాయని అంటున్నారు నిపుణులు. నీరు త్రాగడానికి ఒక మార్గం, సరైన సమయం ఉంటుంది. ఎవరైనా రాత్రిపూట నిద్రపోయే ముందు లేదా నిద్రలేచిన వెంటనే లేదా పగటిపూట ఏ సమయంలోనైనా నీరు త్రాగితే.. తినడానికి ముందు లేదా వ్యాయామం చేసిన తర్వాత నీరు తాగుతుంటే వారు సరైన విధానాన్ని తెలుసుకోవాలి. నీరు త్రాగడానికి సరైన మార్గం, సమయాన్ని ఇప్పుడు తెలుసుకుందాం. రాత్రి పడుకునే ముందు నీళు తాగడంలో తప్పు లేదు. పద్ధతి, సమయం చూసుకోవడం చాలా ముఖ్యం. మీరు రాత్రి నీరు త్రాగిన వెంటనే నిద్రపోతే అది మీ నిద్రను ప్రభావితం చేస్తుంది. ఇటువంటి పరిస్థితిలో నిద్ర లేకపోవడం సమస్య ఉండవచ్చు. అంతే కాకుండా గుండె సంబంధిత వ్యాధులు రావచ్చు. మీరు తరచుగా మూత్ర విసర్జన చేయాల్సి రావచ్చు. ఇది నిద్రలేమికి కారణం కావచ్చు. వాస్తవానికి నిద్రించడానికి 2 గంటల ముందు నీరు త్రాగటం మంచిది. అయితే మీకు చాలా దాహం అనిపిస్తే నిద్రించడానికి 1 గంట ముందు నీరు త్రాగడానికి ప్రయత్నించండి. దీని తర్వాత తాగడం వల్ల సమస్యలు ఎదుర్కోవాల్సి రావచ్చు. చాలా మందికి అర్ధరాత్రి పదే పదే లేచి నీళ్లు తాగే అలవాటు ఉంటుంది కానీ ఈ అలవాటు సరికాదు. ఇది బరువు పెరగడానికి సమస్యలను కలిగిస్తుంది. నిద్రపై కూడా చెడు ప్రభావాన్ని చూపుతుంది. అనేక రకాల ఆమ్లాలు ఆహారంలో ఉంటాయి. హైడ్రోక్లోరిక్ యాసిడ్ అనే ఆమ్లం కడుపులో కూడా ఉంటుంది. అందువల్ల మీ కడుపుకు 40 నుండి 45 నిమిషాలు సమయం ఇవ్వండి. తిన్న వెంటనే నీరు త్రాగడం మానుకోండి.

# మెంతుల ఆరోగ్య ప్రయోజనాలు?

పోపు దినుసుల్లో ఒకటైన మెంతుల గురించి మనందరికీ తెలిసిందే. ఈ మెంతులను ఎన్నో రకాల వంటల్లో ఉపయోగిస్తూ ఉంటారు. వీటిని ఉపయోగించి రకరకాల వంటలు కూడా తయారు చేస్తారు..మెంతులు కూడా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. మరి ముఖ్యంగా డయాబెటిస్ పేషెంట్లు మెంతులు తీసుకోవడం వల్ల అనేక రకాల ప్రయోజనాలను పొందవచ్చు. మరి మెంతుల వల్ల ఇంకా ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం. బరువు తగ్గాలనుకునే వారికి మెంతులు బాగా ఉపయోగపడతాయని చెబుతున్నారు. మెంతులు పీచు, ఖనిజాలు, ఇతర పోషకాలను కలిగి ఉంటాయి. ఒక టేబుల్ స్పూన్ మెంతులు రోజువారీ విలువలో 20 శాతం ఇనుము, 7 శాతం మాంగనీస్, 5 శాతం మెగ్నీషియంను అందిస్తాయి. కాగా మెంతులు ఆకలిని తగ్గించి,కడుపు నిండి భావాన్ని కలిగిస్తాయి. తద్వారా బరువు తగ్గాలనుకునేవారు మంచి ఎంపిక అని చెప్పవచ్చు. మెంతులు తింటే వేగంగా బరువు తగ్గే అవకాశం ఉంది. మెంతి గింజలలోని శ్లేష్మం జీర్ణశయాంతర చికాకును తగ్గించడంలో సహాయపడుతుందట. అలాగే మెంతులు గుండెల్లో మంట, యాసిడ్ రిఫ్లక్స్‌కు మంచిదట. మెంతికూరలో ఉండే సపోనిన్ లు కొవ్వు పదార్థాల నుంచి కొలెస్ట్రాల్‌ను శరీరం శోషించడాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. మెంతులను రాత్రి పూట నీటిలో నానబెట్టి ఉదయాన్నే ఆ నీటిని తాగి మెంతులను తినడం వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలను పొందవచ్చు అంటున్నారు వైద్యులు. మెంతులు నానబెట్టిన నీటిని తాగడం వల్ల షుగర్ అదుపులో ఉంటుందట. మెంతులు హైపర్గ్లైసీమిక్ సెట్టింగ్ లలో ఇన్సులిన్ స్రావాన్ని మెరుగుపరుస్తాయని చెబుతున్నారు. అలాగే ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయట. ఈ విత్తనాలు పీసీఓఎస్ లేదా పీసీఓడీ కోసం అద్భుతమైనవి.



# మందార పువ్వులు తింటే?



మందార పువ్వుల వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. కేవలం మందార పువ్వులు మాత్రమే కాకుండా మందార ఆకులు వల్ల కూడా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి.వీటిని ఎక్కువగా అందం కోసం ఉపయోగిస్తూ ఉంటారు. కాగా మందార పువ్వుల్లో కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్ సి, కాల్షియం, ఐరన్, విటమిన్ బి కాంప్లెక్స్ లు పుష్కలంగా లభిస్తాయి. ఇవన్నీ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. రోజూ ఒక మందార పువ్వును తినడం వల్ల మన ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి అంటున్నారు వైద్యులు. ఏంటి మందార పువ్వు నువ్వు తినాలా అని ఆశ్చర్యపోతున్నారా. అవునండోయ్ మందార పువ్వు కేవలం అందానికి మాత్రమే కాకుండా ఆరోగ్యానికి కూడా ఎంతో బాగా ఉపయోగపడుతుందట. మరి మందార పువ్వును తినడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. మందార పువ్వుల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఈ యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో ఫ్రీ రాడికల్స్ అని పిలువబడే హానికరమైన అణువులను నాశనం చేస్తాయి. ఇది క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల రిస్క్ న తగ్గిస్తుంది. మందార పువ్వులు కూడా మీరు ఆరోగ్యంగా బరువు తగ్గడానికి ఎంతగానో సహాయపడతాయి. అవును మందార పువ్వు టీ తాగడం వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుందట. దీని వినియోగం బరువు తగ్గడానికి సహాయపడుతుందట.. మందార పువ్వుల్లో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుందట. వీటిని తరచుగా తీసుకోవడం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుందని చెబుతున్నారు. అలాగే గ్యాస్ ఎసిడిటీ వంటి సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుందని చెబుతున్నారు. కాగా మందారం పువ్వులు కాలేయంని ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయట. ఈ పువ్వులు కాలేయం నుంచి విషాన్ని బయటకు పంపడానికి

